వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 14 ఫిబ్రవరి 2025



## అలరించిన భీమన్న యూత్ సాంస్కృతిక కార్యక్రమాలు

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని భీమన్న యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతలను అలరించాయి. గ్రామ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్ తురగ శ్రీధర్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉప అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ లు మాట్లాడుతూ భీమన్న యూత్ చేపట్టిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులు వ వేషధారణ లో జానపద సినిమా పాటలకు నిర్వహించిన నృత్యాలు చూసిన ఆహుతులు మంత్ర ముగ్ధులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ జర్నలిస్టు వాసం లింబద్రి భీమన్న యూత్ అధ్యక్షులు పల్లికొండ సుధాకర్ , ఉప అధ్యక్షులు ద్యావల్ల గంగాధర్, కునరపు భూమెన్,దేవుని నర్సయ్య,ఆర్మూరు శేఖర్ కల్లెడ అశోక్ దేవుని చిన్న రాజం తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎం పి రఘురాం రెడ్డిని కలిసిన టెలీ కమ్యూనికేషన్స్ డీడీ

### ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేయనున్న 4జీ, 5జీ బీఎస్ఎన్ఎల్ టవర్ల గురించి వివరణ



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే) : ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంలలో బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ నెట్వర్క్ విస్తృత అభివృద్ధిని కాంక్షిస్తూ.. ఖమ్మం ఎంపీ, కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డిని టెలీ కమ్యూనికేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వై. శ్రీనివాసరావు గురువారం కలిశారు. హైదరాబాద్ లోని ఎంపీ నివాసానికి వెళ్లి..మారుమూల ప్రాంతానికి కూడా 4జీ, 5జీ నెట్వర్క్ అందించేలా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న టవర్ల గురించి వివరించారు. ఖమ్మం జిల్లాలో పెనుబల్లి మండలం నీలాద్రి, సత్తుపల్లి మండలం దాచారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలం పులిగుండాల, తిప్పాపురం ( సీఆర్పీఎఫ్), వద్దిపేట, తిప్పాపురం-1, గుండాల మండలం రుద్రపాక, ములకలపల్లి-కిష్టారం ప్రాంతాల్లో కొత్తగా టవర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..: తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందేలా చూస్తామన్నారు. మారుమూల గ్రామాలకు సైతం విస్తృత సేవలు అందించేలా చేస్తున్న కృషికి.. తన తోడ్పాటు ఉంటుందని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

## నాల్గవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఖమ్మం, ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ): ఫిబ్రవరి 21న ఖమ్మంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయండి. రాష్ట్రంలో సుమారు 5 లక్షల పైగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హమాలీలు ఉన్నారు వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేక వెట్టిచాకిరిగా చేస్తున్న పరిస్థితి ఉంది, వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం అనేక పోరాటాలు వహించింది ఆ పోరాటాల వారసత్వం కలిగిన ఖమ్మం నగరంలో ఫిబ్రవరి 21నా ఖమ్మం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభ 300 మంది హమాలీ ల తో జరుగుతుంది ఈ మహాసభ పోస్టర్ను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది కార్మికులు తన శ్రమను ధారపోస్తున్నప్పటికీ శ్రమవుదగ్గ ఫలితం లేని పరిస్థితి ఉంది నేడు రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి ప్రభుత్వం నిత్యవసర వస్తువు ధరలను విపరీతంగా పెంచి పరిస్థితి ఉన్నది. ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికులు పస్తులతో ఉండి పనిచేస్తున్న పరిస్థితి ఉంది, ఈ స్థితిలోనే ఖమ్మం నగరంలో జరగబోయే మహాసభల్లో హమాలీ సమస్యల మీద సమగ్రంగా చర్చించి భవిష్యత్తులో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అమలు కనీస వేతన చట్టం అమలు చేయాలని హమాలీలకు కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టించాలని రేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్స్ తోనే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.



## మనలో చాలా కథలు కదులుతుంటాయి

### సాహిత్య విమర్శకులు డా.ఏ.కె.ప్రభాకర్

ఖమ్మం ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ): మనలో చాలా కథలు కదులుతుంటాయి.ప్రతిమనిషిలో అనేక జీవనానుభవ కథలు ఉంటాయని ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.ఏ.కె. ప్రభాకర్ అన్నారు . గురువారం నాడు స్థానిక ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో తెలుగు -హిందీ-ఇంగ్లీష్-ఐ.క్యూ.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "కథలోకి....కథ వర్క్ షాప్"ను కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు కథ,వస్తువు-నిర్మాణం-శిల్పం -ధృక్పథం అనే అంశాలపై మాట్లాడారు.కథల్ని వినటం, చదవటం ద్వారా కథలు రాయొచ్చునని తెలిపారు.కథలంటే మనుషులనడతలకు, వ్యక్తత్వాలకు ప్రతిబింబాలు న్నారు.మనకు తెలియని, తెలిసిన జీవితాలు గురించి కథలద్వారా తెలుసుకుంటామని తెలిపారు.ఇప్పుడు తెలుగు కథ విభిన్నమైన శిల్పంతో, వైవిధ్యంగా వస్తున్నదని వివరించారు.కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు రవిమారుత్, తెలుగు, ఇంగ్లీష్, హిందీ విభాగాధిపతులు డా.పి.రవికుమార్,డా.ఏనర్సమ్మ,డా.గౌస్ షేక్,ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద,వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.బానోత్ రెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ గౌరవ సలహాదారులు ప్రసేన్, సీనియర్ అధ్యాపకులు డా.సీతారాం, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.తొలుత ఖమ్మం ఈస్తటిక్స్ కథలపై బి.ఏ ద్వితీయ సంవత్సర విద్యార్థిని పి.శ్రుతి 35 కథల పరిచయం సమీక్ష పుస్తకం "కథాంశం" ని ఆవిష్కరించారు.

## బెస్ట్ టీ షాప్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



పాలేరు,ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ): చెల్లెమ్మా టీ ఇవ్వు.... త్వరగా పట్టుకురా... చాలా బాగా పెట్టావ్ రా టీ చెల్లీ...... మీ వ్యాపారంలో అంతా శుభమే జరగాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ టీ" షాప్ ను గురువారం మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడిని,అతని భార్యను అభినందించారు.వారితో సరదాగా ముచ్చటించారు. అనంతరం పాలడుగు పూర్ణచ్చందర్ రావు ఇటీవల మరణించగా బాధితులను పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదేవిధంగా చెన్నారంలో చింతనిప్పు సైదులు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. అనంతరం కూసుమంచి మండలంలో మల్లేపల్లి, చేగొమ్మ గ్రామంలో జరిగిన శుభ, అశుభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ చావా శివరామ కృష్ణ, మాజీ సీడీసీ చైర్మన్ జుకూరి గోపాలరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ బాబు, ఎర్రబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు..



## జనంలో ఉంటా, జనం కోసం పని చేస్తా.... వాస్తవాలు మాట్లాడుతా.... నటించడం రాదు

### పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల

పాలేరు, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే): ఎల్లవేళలా నేను జనంలో ఉంటానని,జనం కోసమే పని చేస్తానని,ఉన్నది ఉన్నట్లు మాట్లాడటమే నానైజం అని,నాకు నటించడం రాదని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చెప్పారు.గురువారం నియోజకవర్గంలోని చేగొమ్మ గ్రామంలో ఒక ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ప్రజలు ఆయనతో మాట్లాడుతూ.. మీరు ఉన్నప్పుడే బాగుందని, ఇప్పుడు పరిస్థితులు బాగా లేవని తెలుపగా... వెంటనే స్పందించి కందాల మాట్లాడుతూ...నాకు పదవి శాశ్వతం కాదని, ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాలకు,ఒకరి నటనకు నమ్మి మీరు మోసపోయారని తెలిపారు. ఇప్పుడు ప్రజల మనిషి ఎవరో, పరాయి మనిషి ఎవరో గ్రహించారని, నటనతో ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని ఎద్దేవా చేశారు. ఈ రోజు ప్రజలు చిన్న, చిన్న అవసరాల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు.ప్రజల సమస్యలే నా సమస్యగా భావించానని, అర్ధ రాత్రి ఫోన్ చేసిన స్పందించానని గుర్తు చేశారు. ప్రజల కష్ట సుఖలలో భాగం పంచుకొన్నానని, అందరిని కుటుంబసభ్యులుగా భావించనని వివరించారు. అశుభ, శుభ కార్యాలలో పాల్గొని మీలో ఒకడిగా నిలిచానని గుర్తు చేశారు. ఇప్పటికి భాధితులకు, విద్యార్థులకు సహకరిస్తూనే ఉన్నానని తెలిపారు.ఇప్పటికైనా మీరు వాస్తవాలు పిలుపునిచ్చారు.. తొలుత చేగొమ్మ గ్రామంలో కొద్దీ రోజుల క్రితం మలీది నర్సయ్య మృతి చెందగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళ్ళర్పించారు.మృతుని కుమారులు వెంకన్న, రామలింగయ్య ను పరామర్శించి, మానసిక ధైర్యం కల్పించారు. అదే విదంగా గువ్వలగూడెం గ్రామంలో పాలడుగు ఇటీవల వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు మరణించాగా, అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాదిత కుటుంబం సభ్యులను పరామర్శించరు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, బెల్లం వేణు, డీసీసీబీ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్,నాయకులు కోటా సైదిరెడ్డి, అనగాని నరసింహ రావు, ఎం రేణుబాబు, నెల్లూరి లీలా ప్రసాద్, కనకం నాగయ్య, దాసరి వెంకన్న, బాలకృష్ణ, బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆయా ప్రతాపం



ఖమ్మం,ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ): అంగన్వాడీ కేంద్రానికి చదవు కోసం ఇరుగు కుషి అనే పాపను పంపితే చదువు చెప్పడం మాని పచ్చిబరెకతో వీపుపై వాతలు పడేవిదంగా కొట్టే హక్కు ఎవరిచ్చారు అంటూ బాధితురాలి తాత బండ్ల వెంకటనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన మనవరాలు స్థానిక గోపాలపూరం సెంటర్ 1 నందు చదుకునెందుకు పంపించగా ఆ సెంటర్ ఆయా ఖాసింబీ విచక్షణ రహితంగా పసి పాప అనికూడా చూడకుండా పచ్చిబరెకతో కొట్టడంతో వల్లంతా వాతలు పడి జర్వం తగిలందని ఆవేదన వ్యక్తం చేశారు. తన మనవరాలిని కొట్టిన ఆయా సెంటర్ టీచర్ లను తక్షణమే తొలగించాలని లేదంటే సెంటర్ లో చదువుకోవడానికి పిల్లలు రావడానికి బయపడతారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను దండించి బెత్తంతో కొట్టె హక్కు ఎవరిచ్చారని ఇటువంటి వారు పిల్లలకు చదువు చెప్పెందుకు పనికి రారని సంబంధిత శాఖ అధికారులు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోనే పరిస్థితి ఇలా ఉంటే జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఎలాఉందో అర్ధమవుతుందని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలని కోరారు.

## తల తాకట్టు పెట్టైనా...! ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తాం...!!

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ): తల తాకట్టు పెట్టైనా రాబోవు నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతీ పేదవానికి కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొణిజర్ల మండలం కొండవనమాలలో బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పుట్టిన ఊరుని కన్న తల్లితండ్రులను మరిచి పోతున్న ఈ రోజుల్లో తను పుట్టి పెరిగిన ఈ ఊరికి ఏదోక సాయం చేయాలనే తపనతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన వత్సవాయి రవిని, ఆయన శ్రేయోభిలాషి మాజీ ఎంపీపీ గోసు మధును అభినందించారు. వారిద్దరిని రామలక్ష్మణులుగా కీర్తించారు. రాబోవు మూడు నాలుగు రోజుల్లో సన్నాలకు బోనస్ పడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మూడు ఎకరాలు అన్న రైతులకు రైతు భరోసా అందిందని అంతకంటే ఎక్కువ ఎకరాలు అన్న వారికి త్వరలోనే పడుతుందని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతీ హామీని అనేక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయన్నారు. కులగణనలో పాల్గొనని వారి కోసం మరొక మారు కులగణన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలి

పాలేరు, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే )..... రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మోహమ్మాదమౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సరేష్ పిలుపునిచ్చారు.బుధవారం రాత్రి నియోజకవర్గంలోని గైగొళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన మహాసభలో వారు మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి గైగొళ్లపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు సమయాత్తం కావాలని సూచించారు. కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు పెట్టుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత పార్టీ జెండాను నాయకులు మౌలానా ఆవిష్కరించారు.జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భూక్య నరసింహ, సహయ కారదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, సత్యం, అల్లి వెంకటేష్, జిల్లా నాగరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, రైతు సంఘం నాయకులు రామ్ కోటి, జగన్, జిల్లా నాగరాజు, జిల్లా సైదులు, నరేష్ రెడ్డి, తేలు వెంకన్న, తురక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన కోసమే కాదు, దేశం కోసం కూడా ప్రార్థించండి

### బిహాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహమ్మద్



ఖమ్మం ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ): ఎంతో అదృష్టం ఉంటే తప్ప ఉమ్రా యాత్ర సాధ్యం కాదని , దేవుడు ఇష్టపడ్డ వాళ్లే యాత్ర చేయగలుగుతారని , యాత్ర సందర్భంగా మక్కా , మదిన సందర్శించే యాత్రికులు తమ కోసమే కాకుండా దేశం కోసం దేశ ప్రజల కోసం కూడా ప్రార్థించాలని తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ బాధ్యులు హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఖమ్మం నుండి రంజాన్ స్పెషల్ ఉమ్రా యాత్ర బృందం సాయంత్రం 6:30 కు బయలుదేరి , గురువారం తెల్లవారుజామున 2:45 సమయానికి శంషాబాద్ విమానాశ్రయంలో సౌదీ ఎయిర్లైన్స్ ద్వారా ప్రయాణం తలపెట్టారు. అంతకుముందు రాత్రి 11 గంటల సమయంలో క్లియరెన్స్ పూర్తి చేసుకున్నారు. కాగా , యాత్రికులను ఉద్దేశించి ఈ సందర్భంగా జవ్వాద్ మాట్లాడుతూ తమకోసం తమ పిల్లల కోసం తమ భవిష్యత్తు కోసం ఏ విధంగా ప్రార్థనలు చేసుకుంటారో అదేవిధంగా దేశం కోసం తెలంగాణ రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా ప్రపంచం కోసం కూడా ప్రత్యేక ప్రార్థనలు చేయాలని సూచించారు. అలాగే ఇచ్చిన గైడ్ లైన్స్ ను తూచా తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.

## మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -13 ( వాయిస్ టుడే ): ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.